# Andhra Jyothi

### సికింద్రాబాద్ బెటాలియన్‌లో

## ఖాళీల భర్తీ

సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి కేంద్రంగా పనిచేస్తున్న 125వ ఇన్‌ఫాంట్రీ బెటాలియన్‌లో ఖాళీల భర్తీకి రక్షణశాఖ ప్రకటన జారీచేసింది. బెటాలియన్‌లో హౌస్ కీపింగ్, జీడీ, చెఫ్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సాధారణ విధులు నిర్వహించే సైనిక ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు. పదోతరగతిలో 45శాతం మార్కులతో లేదా ఇంటర్‌లో ప్రతి సబ్జెక్టులో 33శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థులకు అక్టోబర్ 1నుంచి 8వరకు గజరాజ్ స్టేడియం, తిరుమలగిరిలో జరిగే ఎంపిక ప్రక్రియకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో రావాలి.